విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

21వ డివిజన్‌కు రూ. కోటి మంజూరు : ఎంపి ఆదాల

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కొండాయపాలెం గ్రామంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు పార్ల మెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. 30 లక్షల రూపాయలు నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఎంపీఆదాలప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికులనుదేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలోపు రూరల్ నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా రూరల్ నియోజకవర్గంలో ఎక్కడా కూడా కరెక్షన్కు తావులేకుండా చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 20వ అభివృద్ధి కార్యక్రమాలకు మరో కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై భారతదేశ రాష్ట్రపతి చేత ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న మేకల భాస్కర రావును ఎంపీఆదాలప్రభాకర్‌రెడ్డి స్థానిక డివిజన్ నాయకుల సమక్షంలో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , డివిజన్ ఇంచార్జిలు రావు శ్రీనివాస్ రావు (ఆర్ఎస్ఆర్) , తాళ్లూరి సురేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, ఏసునాయుడు, పాశం శ్రీనివాస్, లంక రామ శివారెడ్డి, బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా వైస్సార్సీపీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు పాలకీర్తి రవి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, తదితరురు.

చంద్రబాబు అక్రమ అరెస్టుతో వైసిపి భారీ మూల్యం చెల్లించుకుంటుంది

- చంద్ర మధుసూదన్‌రావు. చంద్ర వెంకయ్య నాయుడు. నాదెళ్లరాజా

విశాలాంధ్ర - వరికుంటపాడు: పచ్చకామెర్లవారికి లోకమంతా పచ్చగా కనబడినట్లు తను దొంగ కాబట్టి బయట వ్యక్తులందరూ దొంగలే అని నిరూపించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాపత్ర పడుతున్నాడని అదిఎప్పటికీ జరగదని వరికుంటపాడుమండల వైసీపీ నాయకులు అన్నారు. ఎవరి నేరచరిత్ర ఏమిటో ఎవరి ఆర్థిక ఉగ్రవాదం ఎలాంటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వార న్నారు. నిజం నిప్పులాంటిది ఒకరోజు అటో ఇటో బయటపడి వైసీపీ నాయకుల కళ్ళు తెరిపి స్తుందని వారన్నారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొలినేని రామారావు ఆదేశాలతో కలిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో నిరసన దీక్ష చేపట్టిన టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎవరైనా దోషి అరెస్టు అయితే వారు చేసిన నేరాలు బయటకు వస్తాయి కానీ చంద్రబాబు అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి ఒక్కొక్కటిగా బయటికి వస్తుందని వారన్నారు. అభివృద్ధిని మరిచి టిడిపి శ్రేణులను అణగదొక్కే విధంగా పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి రాబోవు ఎన్నికల్లో కచ్చితంగా ఇం టికి వెళ్లడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమం లో పాలకొల్లువిజయభాస్కర్‌రెడ్డి,చంద్రనరసయ్య,పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మజన్మనిస్తే...హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది: ఎస్.ఐ

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: అమ్మజన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం యమలోకానికి సోపానమని రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని వలేటివారి పాలెం ఎస్ఐ. బి.బాలు మహేంద్ర నాయక్ అన్నారు. గురువారం విశాలాంధ్ర విలేకరితో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురిం చి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బాధ్యత కలిగిన వారుగా వాహనాన్ని నడిపి ప్రమాదరహిత దేశంగా నిలవాలని అన్నారు ఆటోలలో స్కూల్ విద్యా ర్థులు ప్రయాణించడం చాలా ప్రమాదకరమని పాఠశాల యాజమాన్యం తగుచర్యలు తీసుకోవాలని ఆయన చూచిం చారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా మంది నిర్లక్ష్యంగా సెల్ఫోన్ డ్రైవింగ్ చేయడం వలన గోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలావరకు రోడ్డుప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ సమయంలో తమకుటుంబాలను గుర్తుంచ కోవాలని బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డుప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని ఆయన చూచించారు. డ్రైవింగ్ చేసేతప్పుడు వాహనం ముందు దేవుడు ఫొటో కన్నా మీ కుటుంబసభ్యుల ఫొటో ఉంచుకోవటం శ్రేయస్కరమని ఆయన చూసించారు. డ్రైవింగ్ వృత్తి చాలా బాధ్యతతో కూడుకున్నదని దయచేసి విలువైన ప్రాణాలు కాపాడాలని ఆయన అభ్యర్థించారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవీస్థానంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రము నందు స్వయంభువుగా వెలసి ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆల యం నందు తేదీ 4.8.2023 నుండి 27.9.2023 వరకు అనగా 53 రోజులకు గాను స్వా మి వారి ఆలయం నందు ఉన్న హుండీలు లెక్కింపు ద్వారా మొత్తం రూ.64,03,284 మి క్స్ బంగారు ఆభరణములు 000.162. 000 గ్రాములు,మిక్స్ వెండి ఆభరణములు కేజీ 003.720 .000. గ్రాములు మరియు విదేశీ కరెన్సీ కువైట్ దినార్లు 1 దినార్లు-12, 1/2 దినార్లు-6,1/4 దినార్లు-3,5 దినార్లు-9,10 దినార్లు-5,20 దినాలు-3,సౌదీ అరే బియన్ రియల్స్50-1,10 రియల్స్-1, 100రియల్స్ -1, యుఎస్ఏ డాలర్స్ 1డాలర్ -20,5 డాలర్స్-2,20 డాలర్స్-2, 50 డాలర్స్ -1, సౌదీ అరేబియ న్ 1 రియాల్స్ -2, బెహరన్ 100 దినర్స్ -2ఆదాయం వచ్చినది మరియు అన్నదాన హుండీల లెక్కింపు ద్వారా రూ 4,82,738/-వచ్చినది.హుండీ లెక్కింపునకు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి జనార్దన్ రెడ్డి,ప్రధాన అర్చకు లు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్ వారు,జిల్లా ఎస్ బిఐ బ్యాంక్ రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు,అంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు బ్యాంక్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బందిపాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవే క్షణ నిమిత్తం శ్రీ చంద్రశేఖ రరావు ఏసి ఈఓ నెల్లూరు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వారు నిర్వహించడం జరిగింది. హుండీల ద్వారా వ చ్చిన మొత్తమును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్ నకు జమ చేయడం జరి గినదని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధనరెడ్డి తెలి యజెసారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ మాధవరావుకి లేదు

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోపణలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు శాసనమండలిలో మాట్లాడుతూ 371 కోట్ల రూపాయలను చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని మాట్లాడటం సిగ్గుమా లిన చర్యగా శివరాం అభివర్ణించారు. తుమాటి మాధవరావుకు రాజకీయంగా జన్మనిచ్చింది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని అటువంటి నాయకుడు మీదే ఆరోపణలు చేయడం అంటే తల్లిపాలు తాగి తల్లిరొమ్ము గుద్దటమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. తుమాటి మాధవరావు నోరు అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో కందుకూరు నియోజకవర్గం ప్రజలు తగినగుణపాఠం చెబుతారని శివరాం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతిని అంతమొందించాలని కృషిచేసిన నారా చంద్రబాబు నాయుడుపై నోరు జారిన తుమాటి మాధవరావు బహిరంగ క్షమాపణ చెప్పాలని శివరాం డిమాండ్ చేశారు.

ఏఎస్ పేటలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు

---- వందలాదిమంది జెండాలతో ర్యాలీ ----

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: నెల్లూరు జిల్లా ఏఎస్‌పేట మండల కేంద్రంలో ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేటదర్గా నుంచి మెయిన్ బజార్, బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు .జెండాలు తీసుకొని పెద్ద ఎత్తున ఊరేగింపులో వేలాదిమంది ముస్లిం సోదరులు ర్యాలీలో పాల్గొ న్నారు. దర్గాకు ఉత్తర వైపున ఉన్న కోట బురుజుపై జెండాలు ఆవిష్కరించారు .అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముస్లిం యూత్ నాయకులు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ అనేది ఒక పండుగలా చేసుకుంటామని మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ నిర్వహిస్తామని వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సయ్యద్ జమీల్ అహ్మద్, పఠాన్ అక్రమ్, సయ్యద్ అబి,షేక్‌బాబు, ఖాదర్ భాషా గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

----- టీడీపీ, జనసేన, సీపీఐ కలిసి -----

పోరాటాలు చేసేందుకు సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : గాంధీ జయంతి నాడు జరిగే కార్యక్రమానికి సీపీఐ పూర్తి మద్దతు. తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ బృందం,జనసేన పార్టీ నేతలు గురువా రం సీపీఐజిల్లాకార్యాలయనికి విచ్చేశారు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యసీపీఐ బృందంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారురాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల పరిస్థితులపై చర్చించుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క అరెస్టు సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు భవిష్యత్తులో జిల్లాలో కలిసి పోరాటాలు చేయాలని తీర్మానించారు. టీడీపీతో కలిసి అడుగులో అగుడు కలుపుతామని, ప్రజా పరిరక్షణ కోసం పోరాడుతామని సీపీఐ నాయకులు తెలి పారు. అనంతరం మీడియాతో సిపిఐజిల్లా కార్యదర్శిదామా అం కయ్య మాట్లాడుతూమాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడ్ని చంపిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి. దళితుల పైనే దళిత చట్టాలు అమలు చేసిన ఘనుడు జగన్ మోహన్ రెడ్డి. ఎన్నికల సమీపిస్తున్నం దున ఓటమి భయంతో చంద్రబాబు పై అక్రమ కేసు బానాయి ంచారు. రాజ్యాంగం పాటించాల్సిన వ్యవస్థలు హింసను ప్రోత్సహిం చడం సరికాదు. చంద్రబాబు నాయుడు అరెస్టు పైటీడీపీ చేస్తున్న పోరాటానికి సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుంది. భవిష్యత్తు లో జరిగే పోరాటాలలో కలిసి నడుస్తాం అని అన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూచంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేసిన కార్యక్రమాల్లో తొలి నుంచి సిపిఐ జనసేన పార్టీలు మద్దతు ఇస్తూనే వచ్చాయి. ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగకూడదు. చంద్రబాబు బయటకు వస్తే ఎన్ని కలు చేయలేము అధికారంలోకి రాలేము అన్న ఆలోచనలతో చంద్ర బాబుపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారు. వైసీపీ అధికారంలోకి రాదని ప్రతి సర్వే తెలుపు తుంది. జనసేన టీడీపీ తో కలిశాక మరింత బలం చేకూరింది. జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గాలను అవినీతి నీదోపిడీనీ అన్ని రాజకీయపార్టీలు వ్యతిరేకి స్తున్నాయి. చంద్రబాబు అక్రమ అరెస్ట్, జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలను నిరసిస్తూ గాంధీ జయంతి నాడు "బాపుకి చెబుదాం" అన్న నినాదంతో శాంతి యుతంగా కార్యక్రమం చేపడుతు న్నాం. .బ్రిటిష్ ప్రభుత్వాలుసైతం శాంతియుత పోరాటాలకు అనుమతులు ఇచ్చారు. ఆంధ్రరాష్ట్రంలో ఇంట్లోనిరస నచేయాలన్న పోలీసులు అడ్డుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యం జగన్ మోహ న్రెడ్డికాలికింద నలిగి పోయింది. కనుక ఆ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని సోమిరెడ్డి అన్నారు అనంతరం మరో మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో అక్రమ పరిపాలన కొనసాగు తుంది. రాజ్యాంగ విలువలను కాపాడలేని పరిస్థితి నెలకొంది. సా మాన్యులకు జీవనం దొరకని దౌర్భాగ్య పరిస్థితులు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయి. స్వాతంత్రం వచ్చిన అనంతరం ఇటువంటి పరిస్థితుల ఆంధ్ర రాష్ట్రానికి మునుపెన్నడూ రాలేదు. ఇటువంటి దుర్మార్గమైన పాలనను ఎదుర్కోవటానికి భారత రాజ్యాంగాన్ని రాజకీయ విలువలను పాటించే అన్ని రాజకీయ పార్టీలనుస మన్వయం చేసుకుం టున్నాం. అందులో భాగంగానే బుధవారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయానికి విచ్చేయడం జరిగిందని ఆనం అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్నది అప్రజాస్వామ్య పరిపాలన. దగాకోరు విధానంతో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన నారాచంద్రబాబునాయుడు అరెస్టు చేశారు. గాంధీకి చెబుదాం బాపుకిచెబుదాం అన్న నినాదం తో అందరితో కలిసి పోరాడుతాం. ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా తయారైందంటే లోకేష్ బాబులకు అరెస్టు రంగ సిద్ధం చేయడమే కాక, నారా బ్రహ్మిని, నారా లోకేశ్వరి, నందమూరి బాలకృష్ణ ల పై కూడా కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఏ వచ్చింది అయితే ఈవిషయంపై రాష్ట్ర నాయకత్వం పూర్తి వివరాలను సమాచారాన్ని సేకరిస్తుందని ఆనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి అరిగెల సాయి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, షాన్వాజ్, చిన్న అంకయ్య ,రమణయ్య, నందయ్య, ఆనంద్, నగర సిపిఐ నాయకులు నాగేంద్ర, ప్రత్యూష, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ తెలుగుదేశంపార్టీకిచెందిన మాజీ శాసనసభ్యులు కంభంవిజయరామి రెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాళ్ళపాక అనురాధ, జెన్ని రమణయ్య, రాజానాయుడు, జనసేన జిల్లా కార్యదర్శి ఆలియా,అజయ్ బాబు, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జనవరిలో నెల్లూరులో యానా దుల రాజకీయ ధూమ్ ధాం కార్యక్రమంయానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే వరకు తమ పోరాటం సాగుతుందని యానా దుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య పేర్కొ న్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక జెట్టి శేషారెడ్డి భవనంలో యా నాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంను గురువారం నిర్వహిం చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య మాట్లాడుతూ యానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే వరకు గిరిజనులందరూ ఐక్యంగా పోరాట బాట పట్టాల న్నారు. జనవరిలో యానాదుల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు కళ్ళు తెరిపించేలా నెల్లూరు నగరంలో ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నా మన్నారు. నెల్లూరు నగర మేయర్ పోతులూరి స్రవంతి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ చక్రవర్తి, వెంకట సుబ్బయ్య, చేవూరు సుబ్బారావు, తలపల జయ వర్ధన్ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో అన్ని జిల్లాల ప్రతినిధులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఆర్ఎన్ఆర్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక అన్నమయ్య సర్కిల్ సమీపంలోని ఆర్.ఎస్.ఆర్ కళాశాల విద్యార్థి ఎం.తేజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు, ఆ విద్యా సంస్థల చైర్మన్ చింతం రవీంద్రనాథ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నెల్లూరుజిల్లా చిల్లకూరు ఏపీఎస్ డబ్ల్యు గురుకుల పాఠశాలలో అండర్ 19 (ఇంటర్ స్థాయి) చెస్ పోటీలను నిర్వహించారని తెలి పారు. ఈపోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని, రవితేజ స్వర్‌రెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. దాంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ఈ విద్యార్థి తండ్రి మాదమాల రవీంద్రారెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థి చెస్ లో గెలుపొందినట్లు తెలిపారన్నారు. దాంతో తమ కళాశాలలో అభినంద సభ నిర్వహించి, సన్మానం చేసినట్లు తెలిపారు.

కన్నుల పండువగా గణేష్ నిమజ్జనం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నేతలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: వినాయక చవితి పండువను పురస్కరిం చుకున్న సందర్భంగా బుధవారం, స్థానిక కోట మిట్టలోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బిజెపి రాష్ట్ర నాయకులు మిడతల రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మ్రొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం డీజే స్పీకర్ల ద్వారా భక్తి గీతాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు రాజేశ్వ రమ్మనూనె మల్లికార్జున యాదవ్, కృష్ణ, స్వామి, కమిటీ నిర్వా హకులు ఆదూరు మధు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు నాయకులు నాగేంద్రనాథ్ మృతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆంధ్ర ప్రదేశ్ రైతాంగ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ రైతు నాయకులు వై.నాగేంద్రనాథ్ మృతి చెంది నట్లు, రైతు సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా కలిదిండి మం డలం కొండూరు గ్రామంలో ఆయన మృతి చెందారని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి ఆయన అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప రైతు నాయకుడు ఆయనని తెలిపారు. గత 30 సంవత్సరాల నుంచి ఆయన సాగునీటి సమస్య పై, కనీస మద్దతు ధర పెంపు విషయమై రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలతో ఆయన సంప్రదించిన వ్యక్తి ఆయనను తెలిపారు. 2006 నుండి దేశంలో వరి ధాన్యం ఎం.ఎస్.పి ధరలు ఎక్కువగా పెరగడానికి, ఆయన కృషి మరువ లేదని కొనియాడారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఆయన నిర్వహించారని తెలిపారు. రాజకీయరహితంగా, రైతుల కోసం సేవలందించిన గొప్ప వ్యక్తి ఆయనని తెలిపారు. తమ రైతు సంఘాల సమైక్య తరవున తాము నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు దైవం, మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - నెల్లూరుసిటీ: మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తామని జాతీయ మత్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో మత్స్యకారులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి తున్న సంక్షేమ పథకాలను తమ మత్స్యకారులు అందుకోవాలని కోరారు. అందుకు తగ్గట్టు తమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తామని తెలిపారు. మత్స్యకారు లందరూ రాష్ట్రంలో ఐక్యతతో సంక్షేమ ఫలాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆసంఘం నాయకులు ఏ.బాబ్జి, కే.రాజు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టు పనుల పరిశీలించిన రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రామాయపట్నం పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయని, పోర్టు పనుల ప్రగతి చాలా బాగుందని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి ఎస్ యువరాజ్ అన్నారు. గురువారం ఆయన రామాయపట్నం పోర్ట్ ప్రగతిని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్‌తో కలసి సమీక్ష చేశారు.అనంతరం పోర్టులో జరుగుతున్న మొదటి బెర్త్ నిర్మాణ పనులకు కలెక్టర్ , పోర్టు ఎండి ప్రతాపరెడ్డితో కలసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజు మాట్లాడుతూ మొదటి ఓడ పోర్ట్ లోనికి రావడానికి వీలుగా డ్రెడ్జింగ్ , బెర్త్ నిర్మాణంతోపాటు అన్ని మౌలిక సదుపాయాలు డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సూచిం చారు. పోర్ట్ పరిసర ప్రాంతాల భౌగోళిక స్థితి పై ఆరాతీశారు. మాస్టర్ ప్లాన్ ,మాప్ లను పరిశీలించారు .మాస్టర్ ప్లాన్ ప్రకారం అన్ని అనుమతులు ఉన్నాయో లేదో పరిశీలించు కోవాల న్నారు .పోర్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలైన రహదారులు ,రైల్వే లైన్లు, ప్రహరీ గోడ ఓవర్ హెడ్ ట్యాంక్, కస్టమ్స్ బిల్డింగులు, బెర్తులు, నార్త్ సౌత్ బ్రేక్ వాటర్ పనులు, పూడిక పనులు ,స్టాక్ యార్డ్ మెరక పనులు కూలంకషంగా సమీక్ష చేశారు.ఆప్రాంత ప్రజల పునరావాసం ,పోర్ట్ బుసేకరణ ను రెవెన్యూ అధికారులు సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సోభిక, ఆర్‌పిడిసి ఎల్అధికారులు పోర్ట్ ఎండీ ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పద్మావతి స్థానిక అధికారులు సుధాకర రావు,శేషుబాబు, జెడి ఇండస్ట్రీస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంకు హాజరైన ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని ఒకటో వార్డు జనార్దన్ కాలనీలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, నాయకులు వడ్డెళ్ళ రవి చంద్ర, స్థానిక నాయకులు చేవూరి చంద్రయ్య, మానికల సీతారా మయ్య,ఏలూరిసంజీవరావు,ఏలూరినాగేంద్రబాబు కత్తిశీను, షేక్ మమ్ముషా,శ్రీమన్నారాయణ,మహిళానాయకులు చేవూరి రమణ మ్మ, ఏలూరుపద్మ,పొట్లూరిభవాని, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాదన్ మృతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాదన్ మృతి తీరనిలోటు అని, రైతు సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని చెన్నై ప్రాంతంలో ఆయన మృతి చెందారని తెలిపారు. ఆయన వరి సాగు పంటల పై పలు పరిశోధనలు జరిపి, రైతుల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ఎంఎస్పి పెంపుదలలో కూడా ఆయన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి విన్నవించారని తెలిపారు. పంట సాగులో రైతు పెట్టిన ఖర్చు, యాజమాని జీతం, భూమి కౌలు కలిపి వచ్చిన దానికి 50 శాతం అదనంగా ఎంఎస్పి నిర్ణయించాలని గతంలో ఆయన సూచించినట్లు తెలిపారు. ఆ సూచనలను ప్రభుత్వం అమలు చేయకుండా పక్కన పెట్టిందని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తులలో ఆయన ఒకరిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్లో మహిళలకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్లో కాన్పుల వార్డు లోనీ మహిళలకు బ్రెడ్స్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి వీరోచిత పోరాటం చేసి బ్రిటిష్ వారిద్దష్టకానికి 23 సంవత్సరాలు వయసులో ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్ ఆశయాలను ముందుకు సాగిస్తామని సమసమాజ స్థాపన కోసం దేశ సమైక్యత కోసం పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు గౌస్, మధు, బాదుల్లా, అల్తాఫ్, ఉమర్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌పైనా జగన్ కుట్రలు

- టీడీపీని అణగదొక్కడం మీ వల్లకాదు
- ఎన్నికల తర్వాత మీరు ఇంటికి కాదు.... నేరుగా జైలుకే
- ఇంటూరి నాగేశ్వరరావు
- కందుకూరులో 16వ రోజుకు చేరిన రిలేదీక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 16వ రోజు కొనసాగాయి. నియోజ కవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో దీక్షలకు హాజరయ్యారు. దీక్షలకు హాజరైన కందు కూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వ రరావు మాట్లాడుతూ అమరావతి రింగ్ రోడ్డు వ్యవహారంలో నారా లోకేష్ గారిని ఇరికించేందుకు జగన్మోహన్ రెడ్డి మరో కుట్ర చేస్తున్నా రని విమర్శించారు. రింగ్ రోడ్డు కోసం అప్పటి ప్రభుత్వం భూసేకరణ చేయలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, అలాంటప్పుడు అవినీతి ఎలా సాధ్యమవుతుందని నాగేశ్వరరావు ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్ష తప్ప, అక్కడ రవ్వంతైనా అవినీతి జరగలేదన్నారు. కానీ ఇలాంటి అక్రమ కేసులకు లోకేష్ భయపడరని, ఆయనకు ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని నాగేశ్వ రావు తెలిపారు. చంద్రబాబు సంఘీభావంగా ప్రతి కుటుంబం నుంచి రోడ్లపైకి వస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సైకో చేష్టలతో ప్రజలు తల పట్టుకుంటు న్నారని, ఇలాంటి మూరు?డ్ని ఇంతవరకు చూడలేదని చెప్పుకుంటున్నారని అన్నారు. పాలనపై దృష్టి పెట్ట కుండా, కేవలం ప్రత్యర్థులను వేధించడమే పనిగా పెట్టుకున్న జగన్మో హన్‌రెడ్డికి, రాబోయే ఎన్నికల్లో శిక్ష తప్పదన్నారు. ఎన్నికలయ్యాక జగన్ రెడ్డి నేరుగా జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, రుణాలు అందించారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో ఏమి సాధించారని అడిగితే, సరిగా సమాధానం చెప్పలేని మంత్రులు, తెలుగుదేశం పార్టీ వాళ్ళను విమర్శించడానికి మాత్రం ముందుంటారని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి మొత్తం తానే చేశానని స్థానిక ఎమ్మెల్యేకు గొప్పలు చెప్పుకోవడం బాగా అలవాటైందని నాగేశ్వరరావు విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, బ్రిడ్జిలు, ఇంకా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నది ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నిం చారు. రాబోయే ఎన్నికల్లో మార్పు కచ్చితంగా వస్తుందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కందుకూరు అన్ని విధాలుగా తీర్చిదిద్దు తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గోచిపాతల మోషే,నాయకులుఉమ్మనేని సుబ్బారావు, రావుల రవి, ముచ్చు వేణు, కన్నా ప్రసాద్, బైరపనేని రమణయ్య, శివరామయ్య, సాదు చెన్నకేశవులు, వేణు, నరాల మాలకొండ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రామచంద్ర రెడ్డి వెంకటేశ్వర్లు, కామినేని ప్రసాద్, ముళ్ళపాటి మహేష్, చుండూరి శీను, మచ్చ మనోహర్, గుమ్మా శివ, దాసరి ప్రమోద గేరా నరేష్, చుంచు శ్రీనివాసులు, బక్కమ ంతల మాల్యాద్రి, శివకృష్ణ, మార్తాల వెంకటేశ్వర్లు, కోక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటే శ్వర్లు, నాయుడు కోటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేష్ మాకా ప్రసాద్, వేయ్యాల మహేష్, అప్పడి ప్రసాద్, ముప్పవరపు వేణు, మహిళా నాయకులు నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి బత్తినఆదెమ్మ,కల్లూరిశైలజ,ద్రాక్షాయిని,అశ్విని,రసూల్ బి, ఎస్తేరమ్మ, లక్ష్మీదేవి, మానస మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్. స్వామి నాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరనిలోటు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: న్యూఢిల్లీ, హ్యాబిటేట్ సెంటర్‌లో క్రాప్ లైఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి వ్యవసాయ సదస్సులో హర్యానా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి జయప్రకాష్ దలాల్, ప్రముఖ శాస్త్రవేత్తలతో కలిసి పాల్గొన్న ప్రసంగించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హరిత విప్లవంలో ప్రధాన పాత్ర పోషించిన, భారతదేశం గర్వించదగిన, వ్యవసాయ రంగానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త పద్మశ్రీ డా.స్వామి నాథన్ మృతి,భారతదేశ వ్యవసాయ రంగానికి తీరని లోటు అని పేర్కొంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

నేడు గుర్రం జాషువా 128వ జయంతి సభ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: గుర్రం జాషువా 128వ జయంతి సభ రేపు సాయంత్రం 6 గంటలకు కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ ఉద్యోగుల సమాఖ్య డివిజన్ అధ్యక్షులు జడ రాములు తెలిపారు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గౌడ పేరు కాంతారావు మాదిగ పందలపాడు గ్రామంలో జయంతి సభ పాంప్లెట్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాషువా గారి కవితలు సామాన్య మానవునికి కూడా అర్థమయ్యే రీతిలో ఉంటుందన్నారు. వారు సమాజం ఎదుర్కొంటున్న అనేక రుగ్మతలపై తన కలంతో సమాజాన్ని మేల్కొలిపిన విశ్వ కవి కోకిల నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా ని స్మరించుకోవడం వారికి ఘనమైన నివాళులర్పించడం సమాజ బాధ్యతని వారు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి గారు మరియు ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు చింతకింది కాశిం విచ్చేయుదురు. సభ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కలవు గబ్బిలం నాటకం ఏకపాత్రాభినయం కలదు కావున ఈ సభకు వివిధ ప్రజా సంఘాలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు జాషువా అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బ్రహ్మయ్య కిషోర్ నరేష్ మహేంద్ర నాగేష్, చిన కోటయ్య హానోక్ తిరిపాలు శాం, జయ సంగీత నరసింహారావు ఆనందరావు దావీదు ఇస్సాకు యసోబు ఏబు చినకోటేసు టార్జిన్ సన్నీ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్ బిల్లును వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్న అసెంబ్లీ మరియు శాసనమండలిలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్ర నిరసనను తెలియజేసింది. బిల్లు తాలూకు ప్రతులను కందుకూరు లోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద దహనం చేయడం జరిగింది.ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు నేటి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల తర్వాత సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని కాదని గ్యారెంటీ పెన్షన్ స్కీముని ప్రవేశపెట్టటాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఒక్క రోజు అయిన చట్ట సభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పాత పెన్షన్ విధానాన్ని మరి జీవితకాలం సేవ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు పొన్నలూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

అవినీతిపరుడికి సీఎంగా ఉండే అర్హత లేదు

- సైకో జగన్ చేతగాని పాలనతో తిరోగమనంలో పడ్డ ఆంధ్ర రాష్ట్రం
- స్కిల్ డెవలప్మెంట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని నిర్ధారణ
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- నెల్లూరులో వెనక్కి నడిచి వినూత్న నిరసన తెలిపిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నెల్లూరులో నిరసనల ఉద్రిక్తత కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు టీడీపీ నేతలు వినూత్న నిరసన గురువారం చేపట్టారు. నెల్లూరు వీఆర్‌సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు భారీగా విచ్చేసిన టీడీపీ శ్రేణులు వెనక్కి నడుస్తూ నిరసన తెలిపారు. సైకో జగన్ చేతగాని పాలనతో ఆంధ్ర రాష్ట్రం తిరోగమనంలో ఉందని నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తీవ్రస్థాయిలో సీఎం జగన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. సీఎంగా ఉండే అర్హత జగన్ కి లేదన్నారు. అవినీతిపరుడైన జగన్ మరో నాలుగు నెలల్లో ఇంటికి వెళ్లడం ఖాయమని ఘంటాపథంగా చెప్పారు. టీడీపీ సీనియర్ నేతలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని సందర్శించామని, అక్కడ ఎలాంటి అవినీతి కనిపించలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పాక అనురాధ, విజేత, మామిడాల మధు,కువరపు బాలాజీ, కవీర్. శ్రీనివాసులు, ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ , జాకీర్,టీడీపీ నాయకులు , కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌లో ప్రపంచ రేబీస్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ నందు ప్రపంచ రేబీస్ దినోత్సవం లూయిస్ పాశ్చర్ జ్ఞాపక ర్థంగా ఆయన మరణించిన రోజైన ప్రతి సంవత్సరం సెప్టెంబరు 28న నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మొదటగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడైన శ్రీ జీన్ హెన్రి డ్యూనాంట్ చిత్రపటానికి కోశాధికారి సురేష్ కుమార్ జైన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, వాకాటి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన నెల్లూరు జిల్లా లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు 1996లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సెంటర్ ను ప్రారంభించబడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవటం చాలా సంతోషముగా ఉందని తెలియచేసారు. ప్రపంచ వ్యాప్తంగా ఒక సంవత్సరంలో సుమారుగా 60 వేల మందికి పైగా రేబిస్ వ్యాదితో మరణిస్తుంటే, అందులో సుమారు 20 వేల మంది మనదేశంలోనే రాబిస్ వ్యాధితో మరణిస్తున్నారని మరణిస్తున్న వారిలో 15 సంవత్సరముల లోపు పిల్లలే అధికముగా ఉంటున్నారని తెలియచేసారు. నెల్లూరు రెడ్ క్రాస్ ఏఆర్వి వ్యాక్సిన్ సెంటర్ లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ను రోజుకు 50 నుండి 60 మంది సంవత్స రానికి సుమారుగా 17 వేల మందికి వ్యాక్సినేషన్ అతి తక్కువ ధరతో చేస్తున్నామని తెలిపారు. వ్యాక్సినేషన్ సదుపా యం పొందుతున్న రోగులకు వ్యాక్సినేషన్ తో పాటు కుక్కల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు ఇతర జంతువుల ద్వారా రేబిస్ వ్యాధి సోకకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురిం చి అవగాహన కూడా కల్పిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో రెడ్ క్రాస్ ఆశ్రమం కో- కన్వీనర్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, క్లినిక్ కో- కన్వీనర్ ఏ. వి. రమణయ్య, సీనియర్ స్టేట్ కొ-ఆర్డినేటర్ జి.వి. రవి కుమార్, రెడ్ రెడ్ క్రాస్ జీవిత సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

హొటల్ ఎఫ్ 3లో ఘనంగా జాషువా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : మహా కవి, కవికోకిల, కవిశారద, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత విశ్వనరుడు గుర్రం జాషువా జయంతి సభ కందుకూరు ఓ.వి రోడ్డులో ఉన్న ఎఫ్3 ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ రెస్టారెంట్ లో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సాహిత్య వేత్తలు సాహిత్యకారులు మాట్లాడుతూ బాధిత ప్రజల పక్షాన నిలబడి కలాన్నీ కదిలించిన విశ్వనరుడు వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం అని ఆయన అన్నారు అని అన్నారు. జాషువా నాజీవితంలో ఇద్దరు గురువులు వున్నారని ఒకరు పేదరికం మరొకరు ఆకలి అని అన్నారు. జాషువా సాహిత్యం గురించి మాట్లాడాలి అంటే అంటరానితనం నిర్మూలన గురించి మాట్లాడాలి జాషువా సాహిత్యం గురించి మాట్లాడాలి అంటే సమానత్వాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళడం అని వక్తలు అభిప్రాయపడ్డారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ అధ్యక్షత వహించగా ఈకార్యక్రమంలో వి.వి.శేషయ్య రావులకొల్లు బ్రహ్మానందం గేరాచిరంజీవి ఇనకోల్లు మస్తానయ్య పోకూరి మాలకొండయ్య ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు ముప్పవరపు రమేష్ షేక్ మహబూబ్ బాషా కిన్నెర బ్రహ్మయ్య కట్టా వెంకట సుచరిత బిరుదులు సంధ్యారాణి కామాక్షి నాయుడు షేక్ రహీం ఇమ్మానుయేలు మాఘాభక్తుని అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు సమన్వయం చేస్తూ మాట్లాడుతూ ఈరోజు నుంచి నెలరోజుల పాటు జాషువా జయంతి వేడుకలు మాసోత్సవాలుగా నిర్వహిస్తాం. గౌరవ శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి సమక్షంలో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ కందుకూరు చారిత్రక సామాజిక సాహిత్య సాంస్కృతిక నేపథ్యం లో రచయించిన పాలపిట్ట దీర్ఘ కవిత పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది అని తెలియజేశారు.

పెంచలకోన క్షేత్రంలో పవిత్రోత్సవాలలో మూడవ రోజు ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం పెంచలకోన క్షేత్రము నందు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభక్రుత్ నామ సంవత్సర భా ద్రపద ధ్ధ త్రయోదశి సరియగు మంగళవారం తేదీ 26.9.2023 నుండి భాద్రపద పూర్ణిమ శుక్ర వారం 29.9.2023 వరకు పెం చలకోన క్షేత్రం నందు స్వయం భుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా వెలుగుతున్న శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం నందు నిత్య నైతికంగా జరుగు సేవలందు, తెలి సి తెలియక సంభవించు సకల దోష ప్రాయశ్చిత్తము కొరకు శ్రీ పాంచర్త్రారాగమానుసారం పవిత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజున తేదీ 28.9. 2023 న ఉ ఎఎ చతుస్థానార్చన, విశేష హోమము సాఎఎ చతుస్థానార్చన, వేద ప్రబంధ పారాయ ణలు, విశేష హోమము జరిగి నది ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా పి. లోకనాథం, ఝా న్సీ గార్లు నిర్వహించారని ఆలయ అసిస్టేంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలియజెసారు.

జగన్ కళ్ళు తానే పొడుచుకున్నాడు

విశాలాంధ్ర - ముత్తుకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించి జైలుకు పంపించడంతో తనకల్లు తానే పోడుచుకున్నట్టు జగన్ చేసుకున్నాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా కొనసాగుతున్న రిలే దీక్షలు గురువారం మండలంలోని పంటపాలెంలో జరిగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు భయపడవద్దని న్యాయస్థానాలపై తమ పార్టీకి నమ్మకం ఉందని త్వరలో తమ నాయకుడు చంద్రబాబునాయుడు విడుదల అవుతాడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేశాక గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నాయన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించిన చరిత్ర జగన్‌కి దక్కుతుందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 43 వేల కోట్ల కుంభకోణం కేసులో 10 ఏళ్లుగా విచారణ ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే 31 అవినీతి అక్రమ కేసులలో అరెస్టు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం లో కాకాని గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో దుర్మార్గాలను చేసినాడు అన్నారు. తమ పార్టీకి చెందిననాయకులపై అక్రమకేసులు బనాయిస్తూ, కొందరిపై ఎస్సీ,ఎస్టీ కేసులు కూడా పెట్టించాడన్నారు. టిడిపికి చెందిన నాయ కులు కార్యకర్తలు అనేకమంది సర్వేపల్లి నియోజకవర్గం లో జైలుకు వెళ్లిన సంఘటన ఉన్నాయ న్నారు. అనికేపల్లిలో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాన్ని అడ్డుకున్నది కాకుండా పోలీసులు చేత తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఎస్టీ కేసులు పెట్టించారని ఆయన తెలిపారు. అలాగే చంద్రబాబు అరెస్టు తరువాత రాష్ట్రంలో తమ పార్టీ ప్రజల్లోకి మరింతగా వెళ్లిందని జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేయడం వల్ల రాష్ట్రంలో తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నదని ఆయన తెలిపారు. అక్టోబర్ రెండో తేదీన తెలుగుదేశం, సిపిఐ,సిపిఎం, జనసేన, బిజెపి పార్టీలతో కలిసి నెల్లూరులోని గాంధీ బొమ్మ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్ర మాన్ని తెలియజేస్తామని అందుకు సర్వేపల్లి నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్య దర్శులు వల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జున యాదవ్, శ్రీధర్ రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, రాజా యాదవ్, అక్కయ్య గారి ఏడుకొండలు, ఎల్లంగారు రమణయ్య, ఎల్లయ్య, రంగనాథ్, హేమంత్, సురేంద్ర, ప్రభాకర్ రెడ్డి, కోదండ రామయ్య, పర్ల కొండ సీనయ్య, నన్ను దీనయ్య, నక్క మోహన్ రావు, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

సంగం పోలీసు స్టేషన్, సందర్శించిన ఎస్పి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం సంగం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీసులను తనిఖీ ముం దుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీక రించి, సంగం పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీ సుల లో ఉన్న చుట్టుపక్కల ప్రక్కల పరిసరాలు, రిసెప్షన్ గదిని పరిశీలించి, పచ్చదనం పెంచాలని సూచించి, పాత వాహనాలను వేలం వేయాలని ఆదేశించి, ఆపరిధిలోఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపైఆరా తీశారు.అనంతరం పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీ సులలో ఉన్న గత 4 సంవత్సరాల పెండింగ్ కేసుల క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి ,సంతృ ప్తివ్యక్తంచేసిన ఎస్పీ.హైవేపై వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని తద్వారా మరణాల రేటు దాదాపుగా తగ్గుతాయని సూచించిరోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బ్లాక్ స్పాట్ లలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి, అవగా హన కల్పించాలని ఆదేశాలుమద్యం తాగి వాహనాలు నడిపితే పదివేలు జరిమానాతస్మాత్ జాగ్రత్త అన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపులు, కేసులపై పలు సూచనలు.. అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలుగంజాయి, మాద కద్రవ్యాలు, అసాంఘిక కార్యక్ర మాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారుదొంగతనం జరిగిన కేసులలో రికవరీ, ముద్దాయిల అరెస్ట్, దర్యాప్తును పరిశీలించి, త్వరితగతిన బృందాలతో చేధించాలని ఆదేశించారు.దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, అధికారులకు సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు ఇచ్చిన ఎస్పీ.పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లు, సస్పెక్ట్లు పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఆదేశాలు.సైబర్ నేరాలపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచన.. ప్రజలకు %టాఎమీ%, దిశ, ఈవ్ టీజింగ్, లోన్ యాప్స్, బిట్ కాయిన్, అనవసర లింకుల గురించి అవగాహన కల్పించాలని ఆదేశాలు. ప్రజలకు పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలి.పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా? వారి యొక్క గ్రీవెన్స్ ను అడిగి, వెంటనే పరిష్కరించేలా చూడాలనిఆదేశాలు జారీ చేశారు.

జాషువా జయంతి వేడుకలు హాజరైన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీ ఆదాలపద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి వేడుకలు నెల్లూరు నగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పద్మ భూషణ్ గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరి కనకారావు మాదిగ, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు దాసరి అమృత రాజేష్, మూలే విజయ భాస్కర్ రెడ్డి, మండల జెసిఎస్ నాయకులు మొయిల్ల సురేష్ రెడ్డి,రామిరెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరుశ్రీధర్ రెడ్డి, పొట్లూరి జయవర్ధన్, తాళ్లూరి సురేష్ బాబు, బెల్లంకొండ వెంకయ్య, , జగదీష్, ,జాషువా కవితా పీఠం సభ్యులు పాల్గొన్నారు.

నాన్ స్టాప్ బస్సు ప్రయాణ సమయం తగ్గింపు

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఆర్టీసీ డిపో - నెల్లూరు మధ్య తిరుగుతున్న నాన్ స్టాప్ బస్సు ప్రయా ణంలో మరింత సమయం ఆదా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి నుండి నెల్లూరు వెళ్ళు నాన్ స్టాప్ బస్సుకు బస్టాండ్ లో టికెట్ ఇచ్చిన తరువాత, ముసునూరు చేరేలోగా ఎక్కిన ప్రయాణికులకు ముసునూరు వద్ద టికెట్ ఇచ్చే ఏర్పాట్లు ఉండేవని, అదే విధంగా నెల్లూరు నుండి కావలికి వచ్చే సమయంలో ఇనమడుగు రోడ్ వద్ద టిక్కెట్లు ఇచ్చేవారని అన్నారు. ఇందువలన కొంత సమయం వృధా అయ్యేదని వివరించారు. ఇప్పుడు మధ్యలో ఎక్కిన ప్రయాణికులకు బస్సులోనే డ్రైవర్ టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని, అందువలన ప్రయాణ సమయం ఆదా అవుతుందని, మరింత తక్కువ సమయంలో గమ్యం చేరవచ్చని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున కావలి - నెల్లూరు మధ్య ప్రయాణించేవారు నాన్ స్టాప్ బస్సులను ఆదరించాలని అయన కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర - కావలి : స్వచ్ఛంద రక్తదానం కుల మతాలకు అతీతమైన సేవాకార్యక్రమం అని వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ సంస్థ అధ్యక్షులు మొగల్ సలీం బేగ్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ (మహమ్మద్ ప్రవక్త జన్మదినం) సందర్భంగా స్థానిక తుఫాన్ నగర్ లోని సుల్తానే మదీనా మస్జిద్ లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కోవిడ్ -19 ప్రభావం ఎక్కువై రక్తకొరత ఏర్పడిన పరిస్థితులలో 2021 సంవత్సరంలో, తుఫాన్ నగర్ మస్జిద్ లో ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించామని, అప్పటి నుండి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొ న్నారు. ప్రసవించే తల్లులు, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, అత్యవసర వైద్య చికిత్స పొందేవారు, ఇతరులు ఎవరైనా రక్తకొరత కారణంగా ఇబ్బంది పడకుండా తాము రక్తదానాన్ని ప్రోత్సాహిస్తున్నామని అయన వివరించారు. మస్జిద్ కమిటీ పెద్దలు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న పిల్లలు సైతం వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించి శిబిరానికి తీసుకువచ్చారని అన్నారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేసారు. మస్జిద్ కమిటీ సభ్యులుషేక్ ముజిబ్, వాసిమ్ అక్రమ్, షాజహాన్, దస్తగిరి, కాలేషా, వార్డ్ ఇంచార్జి అబ్దుల్లా, గౌస్ అహ్మద్, షాలు, రషీద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు నయీమ్, పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి జీవనశైలితో గుండె జబ్బులకు దూరం

: డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి

వ్యాయామం, మంచి జీవనశైలితో గుండె జబ్బులకు దూరంగా ఉండవచ్చు
అవగాహన ద్వారా 80 శాతం గుండె సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు:నిత్యం వ్యాయామం, మంచి జీవనశైలి ద్వారా గుండె సంభందిత సమస్యలకు దూరంగా ఉండవచ్చునని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీనా వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నెల్లూరులోని అపోలో హాస్పిటల్ లో కన్సల్ టెంట్ కార్డియో తొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్. విజ్ఞా చరణ్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్ తో కలిసి గురువారం నెల్లూరులోని అపోలో హాస్పిటల్లో జరిగినవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2011వ సంవత్సరం నుండి ప్రతీ ఏడాది సెప్టెంబర్ 29వ తేదీనా వరల్డ్ హార్ట్ డే జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా 50 శాతం వరకూ గుండె వ్యాధులను నివారించడమే దీని ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. నిత్యం వ్యాయామం చేయడం, మంచి జీవనశైలిని అనుసరించడం ద్వారా గుండె సంభందిత సమస్యలకు దూరంగా ఉండవచ్చునని డాక్టర్ భక్తవత్సలరెడ్డి తెలియజేశారు. ఆహారంలో ఆకుకూరలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు.రోజూ కనీసం 7 గంటలు నిద్రపోవాలని, మానసిక ఒత్తిడికి గురికాకుండా యోగా, ధ్యానం వంటివి చేయాలన్నారు. మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలని సూచించారు. మాంసం, పాలు, గుడ్లు, ఫాస్ట్ ఫుడ్స్, అధిక చక్కెర కలిగిన ఆహార పదార్థాలు తినకూడదన్నారు. పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు, ధాన్యాలు తీసుకోవాలని డాక్టర్ భక్తవత్సల రెడ్డి తెలిపారు. కనీసం ఏడాదికి ఒక్క సారైనా గుండె సమస్యలకు సంభందించిన పరీక్షలు చేయించుకో వాలన్నారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో గుండె సంభందిత రోగాలకు అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రపంచ స్థాయి వైద్య పరికరాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అపోలో హాస్పిటల్‌లో బీపి, షుగర్, ఈసీజి పరీక్షలను పూర్తి ఉచితంగా చేస్తున్నట్లు తెలియజేశారు. గుండె సంభందిత రోగులు అపోలో హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా అపోలో హాస్పిటల్ నందు ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గుండెకు సంబంధించి ప్రత్యేకంగా క్లినిక్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు అలాగే ఈ క్లినిక్ అక్టోబర్ నెలలో పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఆతరువాత నవం బర్ నుంచి ప్రతి సినీ ఆదివార ములలో మాత్రం క్లినిక్ పనిచేస్తుందన్నారు ఈరోజు మానవుల యొక్క దైనందిన జీవితంలో చిన్న వయసు నుండి అధికంగా మానసిక ఒత్తిళ్లకుగురికావడం, అదేవిధంగా తీసుకునే ఆహారంలో ఫాస్ట్ ఫుడ్లు జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల కుంటి సంబంధించిన వ్యాధులు అధికంగా వస్తున్నాయని ఈరోజు దేశంలో కరోనా కంటే అత్యంత తీవ్రమైన సమస్యల మైనటువంటి ఒత్తిళ్లతో ఈ గుండె జబ్బుతోనే 50 శాతం మంది చిన్న వయసులోనే చనిపోవడం జరుగుతున్నది. అందుకని వ్యాధి వచ్చే దానికంటే ముందుగా వ్యాధి రాకుండా నివారణకు రఘు ఆహార నియమాలు పాటించి ఒత్తిడి లేని జీవితాన్ని గడిపేందుకు తీసుకో కొంత అవగాహన అవసరం అని డాక్టర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుఅపోలో హాస్పిటల్ కు చెం దిన పలువురు గుండె వ్యాధి వైద్య నిపుణులు సిబ్బంది పాల్గొని ప్రజలకు సందేహాలు నివృత్తి చేయడమే కాకుండా అవసరమైన టువంటి సూచనలు సలహాలను ఇచ్చారు.

అభ్యుదయ భావాల కవి "జాషువా" : అరసం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాశాఖ గురువారం ఉదయం దర్గామిట్ట లోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో కవికోకిల గుఱ్ఱం జాషువా 128 వ జయంతి సభ నిర్వహించింది. తొలుత అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కరుణశ్రీ అతిథులను వేదికమీదకు ఆహ్వానించారు. సభను ప్రారంభిస్తూ అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెరుగు రామకృష్ణ జాషువా సృజించిన కవిత్వాన్ని మొత్తంగా చూసినప్పుడు, ఆయన ప్రత్యామ్నాయ కవే కాదు పరిపూర్ణ కవి కూడా అన్నారు.రవీంద్రనాద్ ఠాగూర్ లా, సుబ్రమణ్య భారతిలా జాషువా భారతీయ కవని నిస్సందేహంగా చెప్పొచ్చు అన్నారు.దళిత బహుజన కవిత్వానికి తొలి బాటలు వేసింది జాషువా కవిత్వమే అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ తెలుగు వాక్యానికి వాడ సౌందర్యం అద్దినవాడు మహాకవి జాషువా అనిచెప్పారు. పుట్టుక కారణంగా మనిషిని అమానవీకరించిన కుల సమాజంతో పోరాడి గెలిచినవాడని ప్రశంసించారు.ఆంధ్రప్రదేశ్ అరసం ప్రచురణ చేసి ఇటీవల జబల్పూర్ జాతీయసభలలో వెలువరించిన మణిపూర్ మంటలు తెలుగు-హిందీ కవితాసంకలనంనుసభలో పరిచయం చేశారుముఖ్య అతిథి విశ్రాంత తెలుగు ఆచార్యులు డాక్టర్ తలారి మాలకొండయ్య కీలక ప్రసంగం చేస్తూ కవి భావపటిమ చేత వస్తువును మహోన్నత స్థితికి తీసుకెళ్ళొచ్చని జాషువా కవిత్వం తెలియ చెబుతుందన్నారు.పల్లెపదాలు, జానపదాలు విస్తృతంగా జాషువా భావ తీవ్రతతో వాడారన్నారు.హైందవ సంస్కృతి పరిధిలోనే ఆయన రచనలు అధికంగా చేశారన్నారు.జాషువా కల్పనాశక్తి అమోఘమన్నారు. పద్యాలలో అభ్యుదయ భావాలు పలికించిన కవి జాషువా అన్నారు. జాషువా పద్యాలు సందర్భోచితంగా గానం చేసి ఆయన సభను రంజింపచేశారు.విశిష్ట అతిధి సాహితీవేత్త అల్లు భాస్కర రెడ్డి జాషువా కవి తత్వం గొప్పది,చాల సహజంగా తన కష్టాలు పద్యాల్లో చెప్పారన్నారు. అబద్దాన్ని మృష, ఇంకును మషీపంకం అనే అందమైన పదాల్లో సృజన చేశారన్నారు.అరసం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య జాషువా నవ సమసమాజం కోసం కలలు కన్నాడన్నారు. కెవిసి ప్రభుత్వకళాశాల తెలుగు సహాయ ఆచార్యులు పులి చెంచయ్య మాట్లాడుతూ జాషువా మహా చమత్కారం కలిగిన వారు అన్నారు. అరసం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు ముఖ్యఅతిధి విశిష్ట అతిధులను సత్కరించారు. అరసం జిల్లా కోశాధికారియువకవి అన్నం శివకృష్ణ వందన సమర్పణ చేశారు.